01ATP31F_01ATP31F.qxd 31-12-2024 PM 11:46 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 01 జనవరి 2025 పేజీలు : 04

ఆశల పల్లకిలో న్యూ ఇయర్ 2025

- ఉమ్మడి అనంతపురం జిల్లాను ప్రగతి బాటలో ముందుకు తీసుకెళ్లాలని మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలపై గంపెడు ఆశలు
- ప్రజా సమస్యలపై పోరుకు సిద్ధమవుతున్న ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలు
- అర్ధరాత్రి నుంచే అంబరాన్ని దాటిన నూతన సంవత్సర వేడుకలు
- పూల అంగళ్లు.. బొకేలు, పండ్లు, బట్టల దుకాణాల వద్ద కిటకిటలాడిన జనం

మంత్రులు పయ్యావుల కేశవ్, సత్యకుమార్ యాదవ్, సవిత

అనంత వెంకటరామిరెడ్డి, ఉషాశ్రీ చరణ్

అనంతపురం, డిసెంబర్ 31 ప్రభాతవార్త బ్యూరో

2024 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరం 2025కు స్వాగతం పలుకుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పట్టణ కేంద్రాలే కాకుండా, పల్లెల్లో కూడా మంగళవారం అర్ధరాత్రి నుంచి నూతన సంవత్సర వేడుకలు ప్రారంభమయ్యాయి. పట్టణాలు, మండల కేంద్రాల్లో అయితే ఎటు చూసినా సందడి నెలకొంది. జిల్లా కేంద్రమైన అనంతపురంలో ప్రధాన వీధులు జనంతో కిటకిటలాడాయి. బొకేల షాపుల వద్ద పండ్ల దుకాణాల వద్ద వస్త్ర దుకాణాల వద్ద మంగళవారం ఎక్కడ చూసినా జనం గుంపులు, గుంపులుగా కనిపించారు. కొత్త సంవత్సరంలో కొత్త దుస్తులు తొడగాలన్న ఆశతో కొన్ని ప్రాంతాల్లో వివిధ వస్త్ర అంగళ్లల్లోకి వెళ్లి కొనుగోలు చేశారు. పేద వర్గాలకు చెందిన మిగతా 3 లో...

నేడు తిరిగి విధుల్లో చేరనున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

జాతీయ సంతాప దినాలు ఉన్నందున జనవరి 1న కేకులు కత్తిరించడం లేదా వేడుకలు నిర్వహించరాదు..

అనంతపురం, డిసెంబర్ 31 (ప్రభాతవార్త బ్యూరో)

డిసెంబర్ 17వతేదీ నుంచి 31 వతేదీ వరకు 15 రోజులపాటు పితృత్వ సెలవు తీసుకున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, సెలవు పూర్తి చేసుకుని తిరిగి జనవరి 1వ తేదీన బుధవారం విధుల్లో చేరనున్నారు.జాతీయ సంతాప దినాలు ఉన్నందున జనవరి 1వ తేదీన సాధారణ పని దినంగా ఉంది. కార్యాలయ పని నిమిత్తం అధికారులు జిల్లా కలెక్టర్ ను ఎప్పటిలాగే కలవవచ్చు. అయితే అధికారులు ఎవరూ ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకుని కేకులు కత్తిరించడం, అధికారిక వేడుకలు, వినోద కార్యక్రమాలు నిర్వహించకూడదు/పాల్గొనకూడదు. సంతాప దినాలు ముగిసే వరకు మీట్ అండ్ గ్రీట్ కోసం నిర్దిష్ట సమయాన్ని ఇవ్వకూడదు. తదుపరి మీట్ అండ్ గ్రీట్ కోసం సమయం తెలియజేయబడుతుంది. ఈ విషయాన్ని అధికారులు గమనించాలి.

ఉరవకొండ నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీకు బిక్ షాక్..!

-టీడీపీలో చేరిన వజ్రకరూరు, కూడేరు, విడపనకల్లు, మండలాల జెడ్పీటీసీ సభ్యులు, బెలుగుప్ప ఎంపీపీ

-కండువా కప్పి ఆహ్వానించిన రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, డిసెంబర్ 31 ప్రభాతవార్త

ఉరవకొండ నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకు బిక్ షాక్ తగిలింది. బీసీ కురుబ, బోయ, గొల్ల సామాజికవర్గాలకు చెందిన ఆ పార్టీకు వజ్రకరూరు జెడ్పీటీసీ సభ్యురాలు కురుబ వశికేరి తేజేశ్వరి, కూడేరు జెడ్పీటీసీ సభ్యురాలు కురుబ అశ్విని, విడపనకల్లు జెడ్పీటీసీ సభ్యులు బోయ హనుమంతు, బెలుగుప్ప ఎంపీపీ గొల్ల పెద్దన్న రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. మంగళవారం సాయంత్రం అనంతపురం జిల్లా ఉరవకొండ మండల పరిధిలోని పెద్దకౌకుంట్లలోని మంత్రిస్వగృహంలో జరిగినకార్యక్రమంలో మంత్రి పయ్యావుల కేశవ్ వారితోపాటు విడపనకల్లు మండల పార్టీ అధ్యక్షులు బసన్న, వజ్రకరూరుకు చెందిన నాయకులు వశికేరి రమేష్ (జెడ్పీటీసీ తేజేశ్వరి భర్త), కూడేరుకు చెందిన నాయకులు హరీష్ (జెడ్పీటీసీ అశ్విని భర్త)లకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు విలేఖరులతో మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి మోదలు నియోజకవర్గ ఇంచార్జ్ విశ్వేశ్వరరెడ్డి వరకు పదవులు అనుభవించారేతప్ప ఏనాడు కార్యకర్తల బాగోగుల గూర్చి పట్టించుకోలేదని ఆరోపించారు. ప్రధానంగా బీసీలకు పార్టీలో గౌరవం లేదని అయినా చాలా కాలంగా ఓర్చుకొని ఉన్నామన్నారు. తమకు ఓట్లు వేసి గెలిపి ంచిన ప్రజల సమస్యలను పరిష్కరించలేకపోయా మని ఎన్నో మార్లు గ్రామాల్లో సమస్యలను ఇంచార్జ్ దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేదన్నారు. అందుకే మోన్న జరిగిన ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘోరంగా ఓడిపోయిందన్నారు. అనుభవజ్ఞులైన, విజన్ కల్గిన నారా చంద్రబాబునాయుడు మీద నమ్మకంతో రాష్ట్ర ప్రజలు కూటమి పార్టీలను అఖండ మోజార్టీతో గెలిపించారన్నారు. రాష్ట్రం అన్నిరంగాల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో అభివృద్ధి చెందుతుండగా కేవలం 6 నెలల కాలంలోనే రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ నేతృత్వంలో నియోజకవర్గం గతంలో ఎన్నడూ లేనంతగా అభివృద్ధిలో పరుగులు పెడుతోందన్నారు. మంత్రి పయ్యావుల కేశవ్, టీడీపీసీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు నాయకత్వంలో తమపై నమ్మకంతో ఓట్లు వేసిన ప్రజలకు సేవ చేయాలన్న ఉద్దేశంతోనే వైఎస్సార్‌సీపీను వీడి తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగిందన్నారు. మరికొందరు ప్రజా ప్రతినిధులు, ముఖ్య మిగతా 3 లో...

రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరిన కూడేరు, విడపనకల్లు, వజ్రకరూరు మండలాల జెడ్పీటీసీలు, బెలుగుప్ప ఎంపీపీ

త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

- పేదల కళ్ళల్లో ఆనంచూడలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యం



పంపిణీ చేస్తున్న మంత్రి సవిత

పెనుకొండ డిసెంబర్ 31 ప్రభాతవార్త

రాష్ట్రంలోత్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలు చేయడం జరుగుతుందని జరుగుతుందని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సంజీవ రెడ్డి గారి సవిత తెలిపారు మంగళవారం మండలంలోని ఆడదాకులపల్లి గ్రామంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. పేదల కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని ఆమె అన్నారు. పేదల సంక్షేమానికై ఆయన హార్నిశలుకృషి చేస్తున్నారన్నారు. తదనంతరం లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేశారు లబ్ధిదారులతో ఆమె ముఖాముఖి మాట్లాడారు చంద్రన్న ప్రభుత్వం ఎలా ఉంది, ఫింఛన్ ఎంత వస్తోంది, సమస్యలు ఏమైనా ఉన్నాయ అని ఆడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు పెన్షన్ దారులు ప్రజలు పెన్షన్ సక్రమంగా వస్తుందని అన్ని సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఆనందం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 63 లక్షల మందికి దాదాపు 2,700 కోట్ల రూపాయలు సత్యసాయి జిల్లాలో 2,64,629 మందికి 114 కోట్ల రూపాయలు పెనుకొండ నియోజకవర్గ వ్యాప్తంగా 41,140 మందికి గాను 17కోట్ల 65 లక్షల రూపాయల అదేవిధంగా అడదాకుల పల్లి గ్రామంలో 280 మందికి 11,54,000 రూపాయలు పెన్షన్ అందుతోందని మంత్రి సవితమ్మ తెలిపారు. భర్త చనిపోతే వెంటనే భార్యకు పెన్షన్ మంజూరు విధానంలో మార్పులు చేశారని ,మూడు నెలలుగా వివిధ కారణాలతో పెన్షన్ తీసుకోని 50 వేల మందికి సైతం ఇవాళ పెన్షన్ పంపిణీ రెండు, మూడు నెలల మొత్తం పెన్షన్ ఒకేసారి అందచేస్తున్నామని మంత్రి సవిత తెలియచేసారు.వైసిపి పాలనలో రాష్రం 40 ఎళ్ళు వెనక్కి వెళ్ళిపోయిందని, ఇచ్చిన మాటలన్ని తప్పి జగన్ మాట, మడమ తిప్పేసారన్నారు, చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అవ్వగానే ఇచ్చిన మాట ప్రకారం ఫించన్ మొత్తాన్ని పెంచారని. గత ఐదు సంవత్సరాలలో వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి కుంటుపడిందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒకపక్క అభివృద్ధితో పాటు మరోపక్క సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని అధికారంలోకి వచ్చి 6 నెలల్లో నే మీ గ్రామానికి 40 లక్షల రూపాయల నిధులతో కల్వర్టు ,సీసీ రోడ్డు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని మంత్రి తెలియచేసారు. గత ఐదేళ్ల జగన్ పాలనలో బటన్ నొక్కడం తప్పితే ప్రజలకు చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. రాష్ట్రం అప్పుల్లో ఉన్నప్పటికి ప్రజలకు ఇచ్చిన హామీలను ఎంత కష్టమైన ఈ కూటమి ప్రభుత్వం అమలు చేసి తీరుతుందని అన్నారు. కూటమి పాలనలో పింఛన్లు పెంపు, ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు, అన్నా క్యాన్టీన్లు ప్రారంబించామని . మహిళలకు ఉచితంగా సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు సౌకర్యం కల్పించామని,. పేద ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమించి కష్టపడతారని అన్నారు. ఇది ప్రజల ప్రభుత్వం అని ప్రతి ఒక్కరూ ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులకు గిట్టుబాట ధరలు కల్పిస్తాం ఎంపీ,ఎమ్మెల్యే

బుక్కరాయసముద్రం డిశంబర్ 31 ప్రభాతవార్త

రైతులు పండించిన పంటలకు గిట్టుబాట ధరకల్పించి వారిని కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని ఎంపీ అంబికా లక్ష్మినారాయణ,ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ అన్నారు.మంగళవారం బుక్కరాయసముద్రం మండలం రెడ్డిపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగ వారు మాట్లడుతూ 2014 నుండి 2019 నాటి చంద్రబాబుపాలనలో రైతులకు స్వర్ణయుగం రాజ్యమేలిందని,రైతులకు బిందుసేద్యం.స్ప్రింకర్లు 90% సబ్సిడితో అందజేశామని సూక్ష్మ పోషక ఎరువులు నవధ్యాన్యాలను ఉచితంగా అందజేసి ప్రతి రైతు కుటుంబాలను ఆదుకున్న ఘనత టీడీపీ ప్రభుత్వానిదేనన్నారు.ఇక పై కూడ డ్రిఫ్ ఇరిగేషన్,స్ప్రింకర్లు,ట్రాక్టరును అందించే దిశగా కృషిచేస్తామన్నారు.డ్రోన్ సాంకేతికత ద్వారా పంటల పై రసాయన మందులు పిచికారి చేసే విధానం తైవాన్ పంపుల ఉపయోగం వంటి వాటిని పరిశీలించి సబ్సిడీ ద్వారా రైతులకు అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు.రైతులు మేలుకోసం మా కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడు మీతో ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాసరి సునీత,జిల్లా వ్యవసాయధికారి ఉమామహేశ్వరమ్మ,కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త మల్లేశ్వరి,వ్యవసాయశాఖ ఏడి రవి,పశుసంవర్ధకశాఖ ఏడి రత్నకుమార్, పట్టుపరిశ్రమ శాఖ ఏడి ఆంజనేయులు,తహాశీల్దార్ పుణ్యవతి,మండల అభివృద్ధి అధికారి సాల్మన్, మండల వ్యవసాయాదికారి శ్యామ్‌సుందర్‌రెడ్డి, ఉద్యాశాఖ అధికారి శైలజ,టిడీపి మండల కన్వీనర్ అశోకుమార్ తోపాటు టీడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పంట పోలాలను పరిశీలిస్తున్న ఎంపి,ఎమ్మెల్యే

6 నెలల్లో ఏరోజైనా అసెంబ్లీకి వచ్చి మాట్లాడావా..

- ప్రజా స్పందన లేక పెయిడ్ ఉద్యమాలు చేస్తున్నావ్ - వైసీపీ అధినేత జగన్‌పై ఎమ్మెల్యే దగ్గుపాటి ఫైర్



పింఛన్లను అందజేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం అర్బన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త

అధికారంలో ఉండగా అడ్డగోలు నిర్ణయాలు తీసుకుని ప్రజల్ని ఇబ్బంది పెట్టి.. ఇప్పుడు పెయిడ్ ఉద్యమాలు చేస్తున్నారని వైసీపీ అధినేత జగన్‌పై అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విరుచుకుపడ్డారు. నగరంలో మంగళవారం జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. పలు కాలనీల్లో నేరుగా లబ్ధిదారుల వద్దకు వెళ్లి పింఛన్లు అందజేసి, వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివనారాయణశర్మ కూడా పాల్గొన్నారు. 20వ డివిజన్‌లోని పవర్ ఆఫీస్ వద్ద గల మోమిన్ బజార్‌లో ముందుగా పింఛన్ల పంపిణీ చేశారు. ఆ తర్వాత 5వ డివిజన్ ఖాజానగర్‌లోని గంగా గౌరి థియేటర్ వెనుక గుజిరి మార్గంలో పింఛన్లు అందించారు. 50వ డివిజన్ అరుణోదయ కాలనీలో జెండా కట్ట వద్ద 42వ డివిజన్ 6వ రోడ్డు నాగుల కట్ట, 41వ డివిజన్‌లో కైలాసం రోడ్‌లో లబ్ధిదారులకు ఎమ్మెల్యే స్వయంగా పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఒక్క అర్బన్ నియోజకవర్గంలోని 23వేల పింఛన్లు అందిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి ఐదు సంతకాల్లో పింఛన్లు పెంపు ఒకటి ఉందన్నారు. గతంలో జగన్‌కు 2వేల రూపాయల పింఛన్‌ను 3వేలు చేసేంఉదకు ఐదేళ్లకాలం పట్టిందన్నారు. కానీ మేము అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి నెలలోనే 4వేలు పింఛన్ పెంచి మూడు నెలలది కలిపి 7వేలు అందించామన్నారు. పింఛన్లు తీసుకుంటున్న వారిలో ఆనందం అంతా ఇంతా కాదని, మా పెద్ద కొడుకే వచ్చి పింఛన్ అందిస్తున్నారని ముక్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారన్నారు. జగన్ చేసిన తిక్క పనుల వలన లక్షా 29 వేల కోట్ల విద్యుత్‌చార్జీల భారం ప్రజలపై పడిందన్నారు. కానీ ఈ రోజు ప్రజల్లోకి వచ్చి విద్యుత్ చార్జీలు పెంచారని పెయిడ్ ఉద్యమాలు చేస్తున్నారన్నారు. ప్రజా స్పందన లేక ఒక్కొక్కరి 2వందలు ఇచ్చి జనాన్ని తీసుకొచ్చారన్నారు. ప్రజలు మిమ్మల్ని 11 స్థానాలకు పరిమితం చేసినా ఇంకా బుద్ధి రాలేదన్నారు. 6 నెలల్లో అసెంబ్లీకి వచ్చి ఏరోజైనా ప్రజా సమస్యల గురించి మాట్లాడారా అని నిలదీశారు. ప్రజలు మిమ్మల్ని రానున్న రోజుల్లో మరింత ఛీ కొడతారని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. మరోవైపు జాయింట్ కలెక్టర్ శివనారాయణ శర్మ మాట్లాడుతూ.. పింఛన్ల పంపిణీ అత్యంత పకడ్బందీగా జరుగుతోందని అన్నారు. జిల్లాలో తొలిరోజే రికార్డు స్థాయిలో పింఛన్ల పంపిణీ జరిగిందని అన్నారు. ఎవరైనా తొలిరోజు పింఛన్లు తీసుకోకపోతే, మరోరెండు రోజులపాటు తీసుకునే అవకాశం ఉంటుందని లేదా వచ్చే నెల అయినా తీసుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఇన్‌చార్జ్ కమిషనర్ రామలింగేశ్వర్, అనంతపురం అర్బన్ తహశీల్దారు హరికుమార్, సచివాలయ ఉద్యోగులు, టిడిపినాయకులు పాల్గొన్నారు.



02ATP27_02ATP27.qxd 31-12-2024 PM 10:55 Page 1

ఉపాధ్యాయ పరీక్షల్లో సంకల్పంతో లక్ష్యం సాధించాలి..ఎమ్మెల్యే కాలవ

సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ కాలవ

రాయదుర్గం రూరల్, డిసెంబర్ 31 ప్రభాతవార్త:

పట్టణంలోని గత కొన్ని నెలలుగా ఉచిత డీఎస్సీ కోచింగ్ పొందుతున్న అభ్యర్థులు జరగబోయే ఉపాధ్యాయ పరీక్షల్లో దృఢ సంకల్పంతో విజయాన్ని సాధించాలని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు డీఎస్సీ అభ్యర్థులను ఉత్సాహాన్ని నింపారు. మంగళవారం మండలంలోని 74 ఉడేగోళం గ్రామంలోని టెక్నెల్స్ నందు నిర్వహించిన ఉపాధ్యాయ శిక్షణ అభ్యర్థులకు వారి వారి ప్రతిభను బట్టి ప్రోత్సాహక ద్రువపత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరగబోయే ఉపాధ్యాయ పరీక్షల్లో రాయదుర్గం కోచింగ్ సెంటర్ అభ్యర్థులు 50శాతం పైగా విజయం సాధించాలని కోరారు. రాష్ట్రంలో మంచి నైపుణ్యం గల ఫ్యాకల్టీస్ ద్వారా శిక్షణ అందించడం విశేషం అన్నారు. అభ్యర్థులందరూ పరీక్షల్లో విజయం సాధించి సమాజానికి కీర్తి, ప్రతిష్ట లు అందించాలని ఆదేశించారు. అభ్యర్థులు పరీక్షల్లో సత్పవర్తనతో లక్ష్యం సాధించేందుకు కృషి చేయాలన్నారు. శిక్షణ పొందిన అభ్యర్థులు కాలవ శ్రీనివాసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కోచింగ్ సెంటర్ ఉత్తమ ప్రతిభ కనబరిచిన అభ్యర్థులకు సర్టిఫికేట్లను పంపించారు. ఈ కార్యక్రమంలో కోచింగ్ నిర్వహకులు ఇక్బాల్, అయిజ్, రవీంద్ర తెలుగుదేశం పట్టణ అధ్యక్షుడు పసుపులేటి రాజు, బండి చిన్న, శ్రీనివాసులు, మాజీ కౌన్సిలర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఫించన్ల పంపిణీలో పాల్గొన్న మండల ప్రత్యేక అధికారి సలీం భాషా (పి.డి)

బ్రహ్మ సముద్రం, డిసెంబర్ 31. ప్రభాతవార్త

పెన్షన్ పంపిణీ చేస్తున్న సలీం భాష

మండల పరిధిలోని నాగిరెడ్డి పల్లి గ్రామం నందు యన్ టి ఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్ర మం నందు మండల ప్రత్యేక అధికారి సలీం భాషా పాల్గొన్నారు ఈ సందర్భంగా సలీం భాషా మాట్లాడుతూ ప్రభుత్వం జనవరి 1 నూతన సంత్సరాన్ని పురస్కరించుకొని ఒకరోజు ముందుగానే పెన్షన్ లను పంపిణీ చేసి వారిలో ఆనందం కలిగించే ఉద్దేశంతో ఒకరోజు ముందుగానే పెన్షన్ పంపిణీ చేయడం జరిగిందనీ తెలియ చేశారు. ఈ కార్య క్రమంలో ఎంపిడిఓ నందకిషోర్. ఏపిఓ పందరేష్.పంచాయతీ కార్యదర్శి మంజుల, సర్పంచ్ సందీప్ కుమార్.పద్మనాభ. మల్లి.తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ శిలాఫలకాలు ధ్వంసం

బ్రహ్మసముద్రం,డిసెంబర్ 31. ప్రభాతవార్త

పగిలిపోయిన శిలాఫలకం

మండల పరిధిలోని సంతే కొండాపురం పంచాయతీపరిధిలోని సూగేపల్లి గ్రామంలో శ్రీ చనమల్లప్ప స్వామి గుడి సమీపంలో చింత వనంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధిహామీపథకంనందు జరిగిన పనులకు సంబంధించి 150 నామ శిలాఫలకాలకు పెయింటింగ్ వేసి పనులు వివరాలను అందులో రాయించి పని ప్రదేశంలో పెట్టడానికి సిద్ధం చేసి ఉండగా, 30వ తేదీ రాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు సుమారు 50 సిమెంట్ నామ శిలాఫలకాలను పగలగొట్టి ధ్వంసం చేసారని, దుండగులను పట్టుకొని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్ వనిత స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సైకు ఫిర్యాదు చేశారు.

రాయదుర్గం నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

బీఎస్పీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు

రాయదుర్గం టౌన్ డిసెంబర్ 31 ప్రభాతవార్త

బీఎస్పీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు

రాయదుర్గం నియోజకవర్గం ప్రజలకు అధికారులకు, మరియు బహుజన సమాజ్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా ఇళ్లలోనే జరుపుకుని సంతోషంగా గడపాలని, జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు జిల్లాలో 144 సెక్షన్ అమలులో ఉన్నందున విలాసాలకు పోకుండా బహిరంగ ప్రదేశాల్లో మద్యం మత్తులో అల్లర్లకు పాల్పడి మీ అమూల్యమైన జీవితాలను నాశనం చేసుకోకూడదని, తమ ఇళ్ళలోనే నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకొని ప్రతి ఒక్కరు సంతోషంగా గడపాలని పేర్కొన్నారు. రాయదుర్గం నియోజకవర్గం బహుజన సమాజ్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు బుధవారం రోజున నూతన సంవత్సరం సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ కార్యాలయం నందు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఏడు గంటల వరకు అందరికీ అందుబాటులో ఉంటానని అందరూ కలిసి నూతన సంవత్సర వేడుకలు ఘనంగా సెలబ్రేట్ చేసుకుందామని ఆయన తెలియజేశారు.

మండల బిజెపి నూతన కార్యవర్గం ఎన్నిక

రాయదుర్గం రూరల్ డిసెంబర్ 31 ప్రభాతవార్త

మండలంలో క్రియాశీల సభ్యత్వాలు, పోలింగ్ బూత్ కమిటీలు ముగిసిన అనంతరం, రాయదుర్గం రూరల్ మండల కమిటీ ఎన్నిక నిర్వహణలో భాగంగా రాయదుర్గం రూరల్ కు నియా మకమై రిక్రూట్మెంట్ ఆఫీసర్ గా జింక వసుంధర , తిళివీ ఆత్మానంద సమక్షంలో నూతన అధ్యక్ష నియామకం నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా రాయదుర్గం రూరల్ మండలం నుండి్ధ. నాగరాజు ను (చదం) గ్రామస్తు డైన పోలింగ్ బూత్ కమిటీ అధ్యక్షుల,సభ్యుల సమక్షంలో రాయదుర్గం రూరల్ మండల అధ్యక్షునిగా ఏకగ్రీవంగా నియమించి తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నాని ,తిమ్మారెడ్డి, కిసాన్ మోర్చా సోషల్ మీడియా కన్వీనర్ వేణుగోపాల్ రాయ్, సీనియర్ నాయకులు సత్యనారాయణ రెడ్డి,భీమసేన, బోసుల రవి, పోలింగ్ బూత్ అధ్యక్షులు, వివిధ పంచాయతీల నుండి గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

కౌన్సిలర్లు లేక కౌన్సిల్‌మీట్ వాయిదా

గుత్తి, డిసెంబర్ 31 ప్రభాతవార్త

గుత్తి మున్సిపాలిటీ కౌన్సిల్ మీట్ మంగళవారం జరగాల్సి వుండగా కౌన్సిలర్లు ఎవరూ హాజరు కాకపోవడంతో వాయిదా పడింది. నిర్దేశించిన మొత్తం కంటే అదనంగా బిల్లులను ప్రవేశపెడుతున్నారని, కౌన్సిలర్లుగా తమకు అధికారులు విలువ ఇవ్వడంలేదని మనస్థాపంతో కౌన్సిలర్లు సమావేశానికి హాజరు కాలేదని తెలుస్తోంది. వాయిదా పడిన సమావేశాన్ని మూడు రోజుల తరువాత తిరిగి నిర్వహిస్తామని మున్సిపల్ మేనేజర్ రాంబాబు తెలిపారు.

కౌన్సిల్ మీట్‌కు సభ్యులు గైర్హాజరైన దృశ్యం

కార్మికుడి చేతికి గాయం

హిందూపురం టౌన్ డిసెంబర్ 31 ప్రభాతవార్త

గాయపడిన కార్మికుడు

హిందూపురం రూరల్ మండలం తూముకుంట పారిశ్రామికవాడలోని రైల్వే కన్వేయర్స్ పరిశ్రమలో విధి నిర్వహణలో ఉన్న కార్మికుడు రామాంజనేయులు ప్రమాదవశాత్తు తన కుడి చేయి మిషన్ లో చిక్కుకోవడంతో చేతి రెండు వెళ్ళు తెగపడ్డాయి గాయపడిన కార్మికుడిని హిందూపురం పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్స కోసం వైద్యులు బెంగళూరుకు రెఫర్ చేశారు అయితే కార్మికుడికి మెరుగైన వైద్యం అందించి చికిత్సకు అయ్యే ఖర్చును పరిశ్రమ యాజమాన్యం భరించాలని కార్మిక సంఘం నాయకుడు రవికుమార్ డిమాండ్ చేశారు

అయ్యప్ప పూజకు విరాళం

హిందూపురం టౌన్ డిసెంబర్ 31 ప్రభాతవార్త

విరాళం అందజేస్తున్న దృశ్యం

హిందూపురం మున్సిపాలిటీ ఒకటవ వార్డు కోల్ల కుంటలో నిర్వహించే అయ్యప్ప స్వామి మండల పూజ, ఊరేగింపు కార్యక్రమానికి ఇందిరమ్మ కాలనీకి చెందిన సాంబశివ మంగళవారం 5,016 రూపాయలను విరాళంగా కార్యక్రమ నిర్వాహకులకు అందజేశారు ఈ సందర్భంగా అయ్యప్ప భక్తులు సాంబశివ కు కృతజ్ఞతలు తెలిపారు

సమస్యల పరిష్కారంకే రెవెన్యూ సదస్సు..డి.టి

డి.హిరేహాళ్, డిసెంబర్ 31 ప్రభాతవార్త:

సమావేశంలో మాట్లాడుతున్న డి.టి బసవ కుమార్

పదవ సమస్యల పరిష్కారం కే రాష్ట్ర ప్రభుత్వం ప్రజల వద్దకే ప్రభుత్వ యంత్రాంగాన్ని పంపిందని డిప్యూటి తహసీల్దార్ బసవకుమార్ తెలిపారు. మంగళవారం

రెవెన్యూ సదస్సుకు హాజరైన రైతులు.

డి.హిరేహాళ్ మండలం హరదేహాళ్ గ్రామంలో ఆయన దేవాదాయ శాఖ ఇతర అధికారులతో కలిసి రెవెన్యూ గ్రామ సభ నిర్వహించారు. రెవెన్యూ గ్రామ సదస్సులో ఆయన మాట్లాడుతూ భూ రీ సర్వేలో జరిగిన తప్పిదాలను సవరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రవెన్యూ గ్రామ సదస్సులను నిర్వహించే అధికారులను వమీ చెంత కు పంపిందని ఆయన తెలిపారు. భూ రీసర్వే జరిగిన తప్పిదాలపై బాధిత రైతులు ఫిర్యాదుల రూపంలో సదస్సు దృష్టికి తీసుకువస్తే పరిశీలించి పరిష్కారపు కృషి చేస్తామని ఆయన చెప్పారు. ఈ రెవెన్యూ సదస్సులో తమకు అందిన ఫిర్యాదుల మేరకు తమ సిబ్బందిని క్షేత్రస్థాయిలో తనిఖీ లు చేయించి సమస్యను గుర్తించి పరిష్కారం చూపుతామని డి.టి రైతులకు తెలిపారు. ఈ సదస్సులో బాధిత రైతులు పలువురు భూ రీసర్వే లో జరిగిన తప్పిదాలపై ఫిర్యాదులు అందించారన్నారు. ఈ సదస్సులో దేవాదాయ శాఖాధికారి దిలీప్, సర్వేయర్ గుర్రాబాడు వసీకర్, వి.ఆర్.ఓ జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా ఫించన్లు పంపిణీ

డి.హిరేహాళ్, డిసెంబర్ 31 ప్రభాతవార్త:

ఫించను పంపిణీ చేస్తున్న దృశ్యం.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఒకరోజు ముందుగా చేపట్టారు. మంగళ వారం డి.హిరేహాళ్ మండల కేంద్రంలో ప్రజాప్రతినిధులతో కలిసి సచివాలయం సిబ్బంది డి.మాధవి వేకువ జామునే పింఛన్లు పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని బయటపేట కాలనీకి చెందిన మాజీ ఉపసర్పంచ్ ఆంజనేయులు, మిత్రుడు మైనారిటీ నాయకుడు ముల్లా ఖాసీంతోకలిసి పింఛను పంపిణీ చేయడం జరిగింది. వేకువ జామునే పింఛన్ల పంపిణీతో అవ్వ, తాతలు ఆనందంగా సంతోషపడుతూ పింఛన్ల పంపిణీచేస్తున్న, సచివాలయ సిబ్బందిని ప్రజాప్రతినిధులు దీవించారు.

హెల్మెట్ ఉపయోగిద్దాం ప్రాణాలను కాపాడుకుందాం..డి.ఎస్.పి రవిబబాబు

హెల్మెట్ ధరించాలంటూ నినాదాలు చేస్తున్న పోటీసులు పాత్రికేయులు

రాయదుర్గం, డిసెంబర్ 31 ప్రభాతవార్త:

ద్విచక్ర వాహనాదారులు తప్పకుండా హెల్మెట్ ను ఉపయోగించి తమ ప్రాణాలను కాపాడుకోవాలని డి.ఎస్.పి రవిబాబు అన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో హెల్మెట్ వాడకం పై స్థానిక విలేకరులతో సమీక్షించారు. ద్విచక్ర వాహనాదారులు ప్రయాణ సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ఉపయోగించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. రోడునడ ప్రమాదానికి గురైన వారి కుటుంబాలు రోడ్డున పడతాయని తెలిపారు. కార్లలో ప్రయాణించే వారు విధిగా సీటుబెల్టును ఉపయోగించాలనని తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. పట్టణ సిఐ జయ నాయక్ ప్రోత్సాహంతో పోలీసులకు, పాత్రికేయులకు ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేశారు. పట్టణ ప్రజల్లో హెల్మెట్ అవగాహన కల్పించడంలో కృషి చేస్తున్న సీఐ జయనాయక్ ను డీఎస్పీ అభినందించారు. హెల్మెట్ అందించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పాత్రికేయులు, పోలీసులు సమన్వయంతో పోలీస్ స్టేషన్ వరకూ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు గురుప్రసాద్ రెడ్డి, రసూల్ పాత్రికేయులు పోలీసులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్య పరిరక్షణకు సీఎం చంద్రబాబు పెద్దపీట

రాయదుర్గం, డిసెంబర్ 31 ప్రభాతవార్త:

చెక్కును అందజేస్తున్న ప్రభుత్వ విప్ కాలవ

పేదల ఆరోగ్య పరిరక్షణ ముఖ్య మంత్రి చంద్రబాబు పెద్దపీట వేస్తున్నారని ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు వెల్లడించారు. తీవ్ర అనారోగ్యంతో బాధ పడుతూ ఆర్థిక ఇబ్బందుల వల్ల చికిత్స, ఆపరేషన్లు చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధికింద ఆర్థి కసాయంఅందిస్తూ వైద్యోనారాయణుడిగా సేవలు అందిస్తుండటం ఆయన విశాల దృక్పథానికి నిదర్శనమన్నారు. సీఎంసహాయనిధి కింద మంజూరైన చెక్కులను మంగళవారం వడ్డే మారెక్క, కనేకల్లు మండలం, ఎర్రగుంట గ్రామం, రూ.1,20,000, జోగన్న గారి శేఖర్ రాజు-కనేకల్లు మండలం, ఎర్రగుంట గ్రామం-రూ.2,25,000, కావలి మమత, బొమ్మనహాల్ మండలం, లింగదహాల్‌గ్రామం, రూ.1,75,102 రాయదుర్గంలో లబ్దిదారులకు అందజేశారు.

లేపాక్షి ఆలయానికి నూతన శోభ

- లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ రామానందన్

లేపాక్షి, డిసెంబర్ 31 ప్రభాతవార్త

మాట్లాడుతున్న ఆలయ చైర్మన్ రామానందన్

నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా లేపాక్షి వీరభద్రస్వామి ఆలయానికి నూతన శోభను తీసుకొస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ రామానందన్ పేర్కొన్నారు. మంగళవారం నంది విగ్రహ ప్రాంగణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భంగా భక్తులు లేపాక్షి ఆలయానికి అధిక సంఖ్యలో వస్తారన్నారు. సుదూరప్రాంతాలనుండి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వాలంటీర్ వ్యవస్థను చేపట్టడం జరిగిందన్నారు. దాదాపు 50 మందికిపైగా వాలంటీర్లు లేపాక్షి ఆలయంలో పర్యాటకులకు ఎలాంటి తగిన ఏర్పాట్లను చేయడం జరుగుతుందన్నారు. మెడికల్ క్యాంప్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. వీరభద్రస్వామి ఆలయం తూర్పు ద్వార ప్రవేశం ఏర్పాటు చేశామన్నారు. అసవరమైన వారికి వీల్‌చైర్లనుకూడా ఉపయోగించేందుకు తగిన సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఆలయ ప్రాంగణంలో భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రేస్ డిసిసి అధ్యక్షులు కోరి నాగరాజు

కనేకల్లు, డిసెంబర్ 31 ప్రభాతవార్త:

కాంగ్రేస్ డిసిసి అధ్యక్షులు కోరి నాగరాజు ఫైల్ ఫోటో

కొత్తగా వస్తున్న ఈ సంవత్సరం 2025 జనవరిలో ఆడుగుపెడుతున్న ప్రతి ఒక్కరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ అందరూ సంతోషంగా ఉండాలని, అలాగే రానున్న రోజుల్లో మన కాంగ్రేస్ పార్టీన్ర ప్రభుత్వం విజయ డంక మ్రోగించాలని ఈ కూటమి ప్రభుత్వం పడగొట్టి ఢిల్లీ ఎర్రకోటపైన మన కాంగ్రేస్ జెండాను మళ్ళీ ఎగరవేయాలని, మనరాహుల్‌గాంధీ ప్రధాన మంత్రి కావాలని ప్రతి ఒక్కరూ రాంగ్రేస్ పార్టీలో చేరి మన పార్టీనీ బలోపేతం చేసి అందరూ కలిసి మన కాంగ్రేస్ పార్టీనీ గెలిపించాలని పేరుపేరునా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

శ్రీ వివేకానంద పబ్లిక్ పాఠశాల నందు ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

కళ్యాణదుర్గం రూరల్ డిసెంబర్ 31 ప్రభాతవార్త

అకాడమిక్ చైర్మన్ నరసింహచారి కేక్ కట్ చేస్తున్న దృశ్యం

పట్టణంలోని శ్రీ వివేకానంద పబ్లిక్ పాఠశాల నందు సునీత సంగప్ప సూచన మేరకు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల మధ్య 100 కేజీల భారీ కేక్ ను కట్ చేసి నూతన సంవత్సర వేడుకలను జరిపారు. ఈ సందర్భంగా అకాడమిక్ చైర్మన్ నరసింహ చారి మాట్లాడుతూ పాత జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ నూతన సంవత్సరానికి ఆహ్వానం పలికామన్నారు. విద్యార్థులకు వారి కుటుంబ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు వన్నూరు స్వామి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగుడి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం

బెలుగుప్ప, డిసెంబర్ 31 ప్రభాతవార్త

కాలనీ వాసులతో మాట్లాడుతున్న దృశ్యం

మండల పరిధిలోని ఎర్రగుడి గ్రామంలో మంగళవారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బెలుగుప్ప తహశీల్దారు శర్మిల, ఎస్ఐ శివల ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీ వాసులు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ.. ఆలయ ప్రదేశానికిగాని హోటల్‌లో కానీ బార్‌బర్‌షాపుల్లో కానీ, దేవాలయం వెళ్తున్నారా లేదా హోటల్‌లో రెండు గ్లాసుల పద్ధతి ఏమైనా నడుస్తోందా అని అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సమస్యకానీ, విద్యుత్ లైన్లు కానీ, స్థలాల విషయాల్లో కానీ మా సమస్యలను పరిష్కరించాలని అధికారులకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుడి విఆర్ఓ వెన్నెల, తెలుగుదేశం సీనియర్ నాయకులు దబ్బర లక్ష్మినారాయణ, ఎరిస్వామి, శివరామకృష్ణ, రాజు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి పట్టణ అధ్యక్షురాలుగా అంజలి

హిందూపురం టౌన్ డిసెంబర్ 31 ప్రభాతవార్త

అంజలిను సన్మానిస్తున్న బిజెపి నాయకులు

భారతీయ జనతా పార్టీ హిందూపురం పట్టణ అధ్యక్షురాలుగా హిందూపురం మున్సిపాలిటీ 11వ వార్డు కౌన్సిలర్ అంజలి రమేష్ రెడ్డి ని ఆ పార్టీ నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మంగళవారం హిందూపురం పట్టణంలోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో బిజెపి నాయకులు సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా అంజలి రమేష్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి హిందూపురం పట్టణ అధ్యక్షురాలుగా నా ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన భారతీయ జనతా పార్టీ పెద్దలకు నాయకులకు కార్యకర్తలకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో మేలుకుర్తి హరి, శివప్ప, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ సెంట్రల్ సీడ్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రవితేజ రెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు నారా నాగేపల్లి విద్యార్థి ఎంపిక

రొద్దం డిసెంబర్ 31 ప్రభాతవార్త.

జాతీయ స్థాయి ఎంపికైన టి సుకన్యను అభినందిస్తున్న మంత్రి సవిత

గత నెల కాకినాడలో జరిగిన అండర్ 17 సాఫ్ట్బాల్ ఉత్తమ ప్రతిభ కనబరిచిన టి సుకన్య జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది జాతీయస్థాయిలో ఎంపికైన టి సుకన్యను బీసీ వెల్ఫేర్ మినిస్టర్ సవితమ్మ అభినందించి సత్కరించింది జనవరి 5వ తారీఖు నుండి పదవ తారీకు వరకు మహారాష్ట్రలోని జల్గావ్ లో జరిగే జాతీయస్థాయి పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి మన రాష్ట్రానికి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని మంచి శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు మహేష్ ను మంత్రి సవిత అభినందించడం జరిగింది

కూటమి ప్రభుత్వంలో పేదలకు ఒక్క రోజు ముందుగానే పింఛన్లు

- చరిత్రలో వైసిపి ప్రభుత్వంలో ఒక్క రోజైనా ముందుగానే పింఛన్లు ఇచ్చారా- పింఛన్లు పంపిణీలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె

పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, మాజీ మంత్రి

పుట్టపర్తి టౌన్ డిసెంబర్ 31 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వంలో ఒక్కరోజు ముందుగానే పేదలకు పింఛన్లు పంపిణీతో నూతన సంవత్సర పండుగ వచ్చిందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని కొత్త చెరువు మండలంలోని కనిషెట్టిపల్లి ,లింగారెడ్డి పల్లి ,కొత్త చెరువు పట్టణంలోని కమ్మ పాల్యంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తోపాటు నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలు వృద్దులు,వితంతు, వికలాంగులకు పింఛన్లుపంపిణీచేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే పల్లెసింధూరరెడ్డి మాట్లాడుతూ, ప్రజల కు ఇచ్చిన హామీ మేరకు ప్రతినెల ఒకటో తారీఖున అర్హులైన వారందరికీ వారి ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్లను మంజూరు చేస్తున్నామన్నారు. జనవరి 1న నూతన సంవత్సరం సందర్భంగా ఒక్కరోజు ముందుగానే మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన 65లక్షల కుటుంబాలకు ఇంటింటికి పెన్షన్ మంజూరు చేసేవిధంగా ప్రభుత్వం అన్నిఏర్పాట్లు చేసిందన్నారు. గతఐదేళ్ల వైసిపిప్రభుత్వ హయంలో ఏఒక్కరోజైన పేదలకు పింఛన్లు ముందుగా ఇచ్చారాఅని ప్రశ్నించారు. మాజీమంత్రి డాక్టర్ పల్లెరఘునాథ్‌రెడ్డి మాట్లాడుతూ ,వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డికి పేదలపై ఎలాంటిప్రేమ ,చిత్తశుద్ధి లేదన్నారు.టిడిపికూటమి అధికారంలోకి రాగానే చంద్రబాబు ఎన్నికలముందు ఇచ్చినమాటప్రకారం సూపర్ 6పథకాలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు.2025నూతనసంవత్సరంలో ఉగాదికి మహిళలకు ఉచితబస్సు ప్రయాణం, ఏప్రిల్‌లో రైతులకు పంట పెట్టుబడి సాయం రూ.20,000 అందించే కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కసరత్తు చేస్తున్నారన్నారు. అనంతరం పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని కోవెలగుట్టపల్లి పుట్టపర్తి మండలంలోని వెంగలమ్మ చెరువు,చెర్లపల్లి కంబాలపర్తి నల్లమాడ పోలీస్ స్టేషన్ వెనుక వైపున ఉన్న బీసీ కాలనీలో,అదే మండలంలో ని కమ్మవారిపల్లి ,రెద్దిపల్లిగ్రామాల్లో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా పింఛన్లు పంపిణీ చేశారు.

ఎస్సీ కుల గణన అభ్యంతరాల స్వీకరణ గడువు జనవరి 7 కి పొడగింపు

- కలెక్టర్ టీఎస్ చేతన్ - జీవో నెంబర్ 265 విడుదల
- స్వీకరించిన అభ్యంతరాలు జనవరి 11న నమోదు
- తుది కులగణన సర్వే వివరాలు జనవరి 17న వెల్లడి

కొత్తచెరువు డిసెంబర్ 31 ప్రభాతవార్త.

జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

ఎస్సీ కుల గణనపై నిర్వహిస్తున్న అభ్యంతరాల (ఆడిట్ ప్రక్రియ) స్వీకరణ గడువును జనవరి 07వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఓ ప్రకటనలో తెలిపారు. సత్యసాయి జిల్లాలో డిసెంబర్ 31వ తేదీతో గడువు ముగియనుండటంతో మరొక వారం రోజులు పొడిగిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వులు జారీ జారీ చేసింది . ఎస్ఓపీ విధివిధానాలు తెలుపుతూ ప్రభుత్వం 265 నంబరు జీవో విడుదల చేసినట్లు తెలిపారు. ఈ మేరకు జనవరి 7వ తేదీ వరకు కులగణనపై నిర్దేశిత ప్రాంతాల్లో సంబంధిత అధికారులు ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరిస్తారన్నారు. స్వీకరించిన వివరాలను ఆన్లైన్ ప్రక్రియ ద్వారా జనవరి 11వ తేదీ వరకు అధికారులు నమోదు

ఏడి రసూల్ సేవలు మరువలేనివి
- పదవి విరమణ సన్మాన సభలో వక్తలు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త

వికలాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ అబ్దుల్ రసూల్ సేవలు మరువలేనివని వక్తలు పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని బుడ్డప్ప నగర్‌లో ఉన్న వికలాంగులసంక్షేమ శాఖ కార్యాలయంలో ఏడి అబ్దుల్ రసూల్ పదవి విరమణ సన్మాన సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలు శాఖల జిల్లా అధికారులు, దివ్యాంగులు, హిజ్రాలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. అబ్దుల్ రసూల్ కింది స్థాయి ఉద్యోగిగా ఉద్యోగం చేరి విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేస్తూ, ఉత్తమ అవార్డులు అందుకుంటూ అసిస్టెంట్‌డైరెక్టర్‌గా పదోన్నతి పొందారని, దాదాపు 39 సంవత్సరాలు సర్వీసులో భాగా పని చేసి మంచి అధికారిగా గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు. అబ్దుల్ రసూల్ గొప్ప మానవతావాది ఎవరికి హాని చేయని వ్యక్తి. ఆయన పదవీ విరమణ పొందిన తర్వాత ఆయన ఆరోగ్యాలతో కుటుంబ సభ్యులతో కలసి జీవించాలని కోరారు. అనంతరం ఏడి అబ్దుల్ రసూల్ మాట్లాడుతూ.. నేను నా 39 ఏళ్ల సర్వీసులో బాగా పని చేశానని, అందుకు గుర్తింపుగా పది ఉత్తమ అవార్డులు అందుకున్నానన్నారు. తన సర్వీసులో తనకు సహకరించిన జిల్లా కలెక్టర్లకు, ఇతర శాఖల జిల్లా అధికారులకు, ప్రజా సంఘాల నాయకులకు, పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పి సీఈఓ రామచంద్రరెడ్డి, అగ్రికల్చర్ జెడి ఉమా మహేశ్వరమ్మ ఆల్ ఇండియా రేడియో స్టేషన్ డైరెక్టర్ నాగేశ్వర్‌రెడ్డి, చేనేత జౌళి శాఖ ఏడి బసవరాజు, ఆర్కియాలజీ డిపార్ట్ మెంట్ నుంచి రజిత, హౌసింగ్ పీడి శైలజా, డిస్ట్రిక్ట్ హార్టికల్చర్ ఆఫీసర్ నరసిహా, ఏపి ఎంఐపి పిడి రఘునాథరెడ్డి, అగ్నిమాపక శాఖ జిల్లా అధికారి శ్రీనివాసరెడ్డి, డివిఈఓ వెంకటరమణనాయక్, కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ లక్ష్మీనారాయణ, డిసిఓ ఉదయశ్రీ, బిసి రెసిడెన్షియల్ స్కూల్స్ జిల్లా కన్వీనర్ సంగీతకుమారి, జిల్లా గ్రంథాలయ సెక్రెటరీ రమ, డిపిఆర్ఓ గురుస్వామి, ఐసిడిఎస్ కూడేరు ప్రాజెక్టు సిడిపిఓ శ్రీదేవి, విహెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి పెద్దన్నతోపాటు పలు శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, దివ్యాంగులు, బందరీలు తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ సన్మాన సభలోని దృశ్యం

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి అండగా నిలుస్తాం
- క్యాలెండర్ ఆవిష్కరణలో అనంత

అనంతపురం సిటీ, డిసెంబర్ 31 ప్రభాతవార్త

ఉపాధ్యాయుల సమస్యలపై చేసే పోరాటాలకు అండగా నిలుస్తామని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఏపి వైఎస్ఆర్ పిఏ అనంతపురం శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. ఉపాధ్యాయులకు ముందస్తుగా నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న రోజుల్లో ఉపాధ్యాయుల అపరిస్కృత సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని తనవంతు సహకారాన్ని ఎల్లప్పుడు అందిస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు అశోక్‌కుమార్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌గౌడ్, రాష్ట్ర నాయకులు రాధాకృష్ణరెడ్డి, గోవిందురెడ్డి, రమణ, గోపాల్, కృష్ణనాయక్, గంగాధర్‌రెడ్డి, రామకృష్ణ, రవీంద్రారెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సంఘాల క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న అనంత

సాయివిజ్ఞాన పాఠశాలలో నూతన సంవత్సర సంబరాలు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త

స్థానిక 3వ రోడ్డులో ఉన్న సాయి విజ్ఞాన్ పాఠశాలలో నూతన సంవత్సర సంబరాలు జరిగాయి. ఇందులో పాఠశాల డైరెక్టర్ ఎం.పి.శ్రీనివాసులు, సి.కరుణాకర్‌బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, జి.లావణ్యారామ్ పాల్గొనడం జరిగింది. అలానే నూతన సంవత్సరం ఎలా ఉండాలి, ఎలా నడుచుకోవాలి అన్న విషయాలను చక్కగా పిల్లలకు వివరించారు. ఇక 16వ శతాబ్దంలో గ్రెగోరియన్ క్యాలెండర్‌ను ప్రవేశ పెట్టారు. క్రైస్తవ ఇంకా ఇతర దేశాల్లో కూడా కొత్త సంవత్సర దినోత్సవాన్ని జనవరి 1వ తేదిన పునరుద్ధరించారు. అలానే విద్యార్థులకు ఏదైనా ఒక లక్ష్యం పెట్టుకోవాలి, ఆ లక్ష్యాన్ని అనుకున్న సమయంలో సాధఇంచడానికి కావాల్సిన కృషిని, పట్టుదలను పెంపొందించుకొని విజయం దిశగా సాగాలని పాఠశాల యాజమాన్యం వివరించ బడింది. ఇక విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం కలిసి కేక్ కట్ చేసి, ఎంతో వైభవంగా సంబరాలను జరుపుకోవడం జరిగింది.

మాంటిస్సోరిలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త

స్థానిక సంగమేష్‌నగర్, గుత్తి రోడ్‌లో మాంటిస్సోరి పాఠశాలలో ముందస్తు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలను పురస్కరించుకొని పాఠశాలల ప్రాంగణాలను రంగురంగుల బెలూన్లతో అత్యంత సుందరంగా అలంకరించారు. వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాలల కరస్పాండెంట్ సి.సూర్యనారాయణరెడ్డి కేకును కోసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్నారులు నూతన వస్త్రాలు, రంగు రంగుల టోపీలు ధరించి, హ్యాపీ న్యూ ఇయర్ అంటూ సందడి చేశారు. అనంతరం తమ ఆటపాటలతో అలరించారు. తదుపరి చిన్నారులకు కేకులు, మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో పాఠశాలల కార్యదర్శి కె.మాధవి, ప్రిన్సిపల్ కె.పద్మావతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

నారాయణపురంలో పింఛన్లు పంపిణీ

అనంతపురం అర్బన్, డిసెంబర్ 31, (ప్రభాతవార్త)

అనంతపూర్ అర్బన్ నియోజకవర్గంలో ఏ.నారాయణపురం పంచాయతీలో నారాయణపురం గ్రామంలో స్థానిక శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ గారి ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్దిదారులకు పింఛన్లు పంపిణీ చేస్తున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాయల్ మురళీమోహన్ గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్

పింఛన్లు పంపిణీ చేస్తున్న రాయల్ మురళీమోహన్

ఫించన్‌దారులందర్కికి సకాలంలో ఫించన్ పంపిణీ చేశాం
కక్కలపల్లిలో నూతన వితంతు ఫించన్ అందజేశాం
కక్కల పల్లి క్లస్టర్ గ్రేడ్1 పంచాయితీకార్యదర్శి,సర్పంచ్,మాజీ సర్పంచ్

అనంతపురం రూరల్, డిసెంబర్31ప్రభాతవార్త:

అనంతపురం రూరల్ మండలం కక్కలపల్లి క్లస్టర్ పరిధీ పంచాయితీలోని ఫించన్‌దారులందరికి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు సచివాలయ సిబ్బందితోను,స్థానిక నాయకులతో కలసి ఇంటింటికి వెళ్లి ఫించన్‌ను పంపిణీ చేయడం జరిగిందని కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్ 1 పంచాయితీ కార్యదర్శి హిదయతుల్లా తెలిపారు.అన్ని పంచాయితీలో అనేక మందికి వివిధ కారణలతో మంచనానికి పరిమితమైన ఫించన్ దారులకు ఒక్కో రికి రూ.15 వేలు మంజూరు కావడంతో మంజూరైన అమౌంట్‌ను ఫించన్ దారులందరికి సకాలంలో పంపిణీ చేయడం జరిగిందని కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్1 పంచాయితీ కార్యదర్శి యు.హిదయతుల్లా,కక్కలపల్లి గ్రామ సర్పంచ్ గార్లదిన్నె క్రిష్టయ్య,మాజీ సర్పంచ్ శంకర్ తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కక్కలపల్లి పంచాయితీలో ఇటీవల భర్త మృతి చెందడంతో ఆయన భార్య అయిన మిట్టపల్లి పార్వతమ్మకు నూతనంగా వితంతు ఫించన్ రూ.4000 ఈ నెల మంజూరు కావడంతో మంజూరైన వితం తు ఫించన్‌ను ఆమెకు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమ లో సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ అందజేస్తున్న క్లస్టర్ గ్రేడ్1 పంచాయితీ కార్యదర్శి, సర్పంచ్,మాజీ సర్పంచ్

పల్లె కృష్ణ కిషోర్ ను అభినందించిన మునిరత్నం శ్రీనివాసులు మిత్రబృందం

అనంతపురం, డిసెంబర్ 31, (ప్రభాతవార్త బ్యూరో)

బాలాజీ విద్యాసంస్థల అధినేత పల్లె వెంకటకృష్ణ కిషోర్, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి దంపతులు నూతనంగా అనంతపురం శివారులోని ఆలమూరు రోడ్లో కొత్త ఇంటిని అధునాతన సౌకర్యాలతో నిర్మించారు. ఇందులో భాగంగా శ్రీ మునిరత్నం ట్రావెల్స్ అధినేత శ్రీనివాసులు ఇతర మిత్రబృందం మంగళవారం పల్లె స్వగృహానికి వెళ్లి పల్లె వెంకటకృష్ణ కిషోర్ దంపతులను అభినందించడంతోపాటు ఇంటి నిర్మాణం అద్భుతంగా ఉందని అభిప్రాయపడ్డారు.. ఈ కార్యక్రమంలో ముని రత్నం శ్రీనివాస్ తో పాటు అనంతపురం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ నూర్ మహమ్మద్, గంగా గౌరీ థియేటర్ యజమాని వెంకటకృష్ణారెడ్డి, ప్రముఖ దుస్తుల వ్యాపారి వసంత్, టిడిపి నేత పసుపుల శ్రీరామ్ రెడ్డి తదితరులున్నారు..

పల్లె కృష్ణ కిషోర్ ను అభినందిస్తున్న మునిరత్నం శ్రీనివాసులు మిత్రబృందం

ఆశల పల్లకిలో న్యూ ఇయర్ 2025

మొదటిపేజి తరువాయి... వారు రోడ్డు సైడ్ ఉన్న వస్త్ర దుకాణాల్లో కొనుగోలు చేసేందుకు యత్నించారు. పాత సంవత్సరంకు వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా ప్రజల్లో పండుగ వాతావరణం నెలకొంది. దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఇటీవలే మరణించడంతో దేశ వ్యాప్తంగా సంతాప దినాలు నడుస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ కార్యాలయాలు, అధికారుల నివాసాల వద్ద న్యూ ఇయర్ వేడుకలు బుధవారం రోజు కొంత తక్కువగా ఉండే అవకాశం ఉంది. సంతాప దినాల్లో కేకులు కట్ చేయరాదని కూడా జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొనడం గమనార్హం. న్యూ ఇయర్‌ను పురస్కరించుకుని ప్రధాన రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు, నేతల ఇళ్లు బుధవారం రోజు కిటకిటలాడే అవకాశం ఉంది. ఇదే సమయంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 14 శాసనసభ స్థానాలను, రెండు ఎంపి స్థానాలను తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి చేజిక్కించుకుని సంచలనం సృష్టించింది. ఈ నేపథ్యంలో జిల్లాలోని కూటమి ప్రజా ప్రతినిధులపై ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఎక్కువ భాగం ఉంది. జిల్లా మంత్రులు పయ్యావుల కేశవ్, సత్యకుమార్ యాదవ్, సవితలపై ఎక్కువ బాధ్యత ఉంది. వారిపై జిల్లా ప్రజలు ఎక్కువ ఆశలు పెట్టుకున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రగతిబాటలో నడిచేందుకు కొత్త సంవత్సరం 2025లో ప్రత్యేక చొరవ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇదే సమయంలో ఆయా నియోజకవర్గాల్లో ప్రజల ఆశలు, ఆకాంక్షల మేరకు ఎమ్మెల్యేలు, ఎంపిలు, గట్టి చర్యలు తీసుకుని అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి కేంద్రీకరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. జిల్లా ప్రజా ప్రతినిధులతోపాటు అధికారులు, ప్రభుత్వ ఉద్యోగుల కొత్త సంవత్సరంలో చర్యలు తీసుకుని జిల్లా ప్రగతికి బాటలు వేస్తామని ఆశిద్దాం. ఇదిలా ఉండగా కూటమి ప్రభుత్వ వైఫల్యాలను, ప్రజా ప్రతినిధుల అలసత్వ వైఖరిని ప్రశ్నిస్తూ ఎప్పటికప్పుడు ఆందోళన కార్యక్రమాలను చేసేందుకు ప్రతిపక్ష పార్టీలైన వైసీపీ, సిపిఐ, సిపిఎం పార్టీలు తదితర ప్రజా, కార్మిక సంఘాలు కొత్త సంవత్సరంలో తనదైన శైలిలో ముందుకెళ్లే అవకాశం ఉంది. ప్రతిపక్షమైన వైఎస్ఆర్‌సిపి అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, శ్రీ సత్యసాయి జిల్లా వైసీపీ అధ్యక్షులు ఉషాశ్రీ చరణ్ నేతృత్వంలో ఆ పార్టీ నేతలు ప్రజా సమస్యలపై స్పందిస్తూ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు యత్నించాల్సిన అవసరం ఉంది.

ఉరవకొండ నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీకు బిక్ షాక్..!

మొదటిపేజి తరువాయి... నాయకులు కూడా తమ బాటలోనే నడవడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల టీడీపీ నాయకులు రేగటి నాగరాజు, మోపిడి గోవిందు, యర్రగుంట్ల వెంకటేష్, చంద్రబోస్, నూతేటి వెంకటేశ్వర్లు, నాగేంద్ర, ప్రసాద్, హనుమంతు, మల్లి, తిప్పయ్య, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పార్టీలో చేరిన వారందరినీ కుటుంబ సభ్యులుగా భావిస్తాం: తెలుగుదేశం పార్టీపై నమ్మకంతో పార్టీలో చేరుతున్న వారందరినీ అక్కున చేర్చుకొని కుటుంబ సభ్యులుగా భావిస్తామని రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. పార్టీలో చేరికల సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో చేపడుతున్నటువంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, నియోజకవర్గంలో అమలు చేస్తున్నటువంటి కార్యక్రమాలు, గతంలో వైఎస్సార్‌సీపీ పాలనలో సాగించినటువంటి దమనకాండతో విసిగి వేసారిపోయినటువంటి వైఎస్సార్‌సీపీ ముఖ్యమైన నాయకులు, జెడ్పీటీసీ, ఎంపీపీలు తెలుగుదేశంలో పార్టీలో చేరడం బట్టి చూస్తే రాష్ట్రంలో ఎటువంటి మార్పు రాబోతోందని అనడానికి ఇదొక సంకేతమని చెప్పాలన్నారు. రేపటికి రేపే ఎన్నికలు లేవని అయితే చంద్రబాబు చేస్తున్న అభివృద్ధి నియోజకవర్గంలో మేము సాగిస్తున్న అభివృద్ధికి తమవంతు మద్దతుగా ఉండాలని అన్న ఉద్దేశంతో వారు తెలుగుదేశం పార్టీలో చేరారన్నారు. వారిని హృదయపూర్వకంగా పార్టీలోకి ఆహ్వానిస్తున్నామన్నారు. నేను నాతోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలందరూ కూడా వారిని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులుగానే భావిస్తామన్నారు.

నియోజకవర్గంలో రాజకీయాలనేవి ఎన్నికల వరకే ఉన్నాయని ఎన్నికల తరువాత అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, భవిష్యత్తులో కూడా అలాగే ఉంటామన్నారు. ఇప్పుడు పార్టీలో చేరిన వారిని అభినందిస్తూ వీరి బాటలోనే మరికొందరు పార్టీలోకి రావాలని పిలుపునిస్తున్నామని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు.

ఎస్‌టియు డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త

రాష్ట్రోపాధ్యాయ సంఘం ఎస్టీయు నూతన సంవత్సర డైరీలు, క్యాలెండర్లను జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ జాఫర్, సహాయ కార్యదర్శి నారాయణస్వామి, నగర కార్యదర్శి శ్రీరాములు, సిపిఐ నాయకులు కేశవరెడ్డి ఆవిష్కరించారు. మంగళవారం సాయంత్రం ఎస్‌టియు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ. జిల్లాలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అందరం సమిష్టిగా సమన్వయంతో పని చేసి జిల్లా ఎస్టీయు సంఘాన్ని జిల్లాలో ముందు వరుసలో నిలిపేందుకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజినేయులు, రాష్ట్ర అదనపు ప్రధాన సూర్యుడు, రాష్ట్రకార్యదర్శి చంద్రశేఖర్, రాష్ట్ర మున్సిపల్ కన్వీనర్ ఫణి భూషణ్, రాష్ట్ర కౌన్సిలర్ శివయ్యచారి, సురేష్‌బాబు, సీనియర్ నాయకులు మహ్మద్ రఫీ, గోవిందు, అజయ్‌కుమార్, ఎస్‌టియు సిపిఎస్ కన్వీనర్ రవి, జిల్లా, మండల మున్సిపల్ ఎస్టీయు నాయకులు మురళీకృష్ణ, కృష్ణమూర్తినాయుడు, శ్రీనివాసులు నాయక్, చలపతి నాగభూషణ, రామకృష్ణ నరసింహులు ప్రభాకర్, రామాంజినేయులు, డేనియల్, రవినాయక్, కిషోర్ చంద్రశేఖర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్, డైరీని ఆవిష్కరిస్తున్న దృశ్యం

శ్రీవాణి స్కూల్‌లో న్యూ ఇయర్ వేడుకలు

కూడేరు, డిసెంబర్ 31 ప్రభాతవార్త

కూడేరు మండల కేంద్రంలోని శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో న్యూ ఇయర్ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ శ్రీధర్ పాఠశాల ఉపాధ్యాయులతో కలసి కేక్ కట్ చేశారు. అనంతరం విద్యార్థులందరితో కలిసి ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ శ్రీధర్ మాట్లాడుతూ.. న్యూ ఇయర్ విద్యార్థులు వారి తల్లిదండ్రులు సుఖ శాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నామన్నారు.

న్యూ ఇయర్ వేడుకలను జరుపుకుంటున్న దృశ్యం

హౌసింగ్ డిఈఈ మధుసూధన్‌రెడ్డికి ఆత్మీయ వీడ్కోలు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త

గృహ నిర్మాణ శాఖ అనంతపురం అర్బన్ డీఈఈగా పని చేసిన రిటైర్డ్ అయిన మధుసూధన్‌రెడ్డి ఆత్మీయ వీడ్కోలు సభ ఆ శాఖ జిల్లా కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి హౌసింగ్ పిడి శైలజా అధ్యక్షత వహించారు. విధి నిర్వహణలో డీఈఈ మధుసూధన్‌రెడ్డి చేసిన సేవలను పిడి కొనియాడారు. క్రమశిక్షణ, అంకితభావం, చిత్తశుద్ధితో సేవలందించి జూనియర్లందరికీ ఆయన ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. ఉద్యోగ జీవితంలో ఎంతో మందికి ఆయన ఒక గైడ్ లా వ్యవహరించి, జీవితాన్ని నిలబెట్టారని గుర్తు చేశారు. విధి నిర్వహణలో ఎంత బిజీగా ఉన్నా తనకిచ్చిన లక్ష్య సాధనలో అందరి కంటే ముందుండేవారని పలువురు వక్తలు తెలిపారు. అనంతరం శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. డీఈఈ మధు, వారి కుటుంబ సభ్యులు సంపూర్ణ ఆయురారోగ్యాలతో, హాయిగా శేష జీవితం పరిపూర్ణం చేసుకోవాలని వక్తలు ఆకాంక్షించారు. కార్యక్రమంలో మేనేజర్ ఖాసీం, అసిస్టెంట్ మేనేజర్ అల్తాఫ్, హెడ్ క్వార్టర్ డీఈ లక్ష్మీనారాయణమ్మ, రాప్తాడు డీఈ శ్రీమన్నారాయణ, కళ్యాణదుర్గం ఇన్‌చార్జ్ డీఈ విజయభాస్కర్, ఉరవకొండ ఇన్‌చార్జ్ డీఈ హనుమప్ప, తాడిపత్రి ఇన్‌చార్జ్ డీఈ షాషావలి, శింగనమల ఇన్‌చార్జ్ డీఈ రామ్మూర్తి, గుంతకల్లు ఇన్‌చార్జ్ డీఈ వెంకటేశ్వర్లు, రాయదుర్గం డీఈ రంగస్వామి, అనంతపురం అర్బన్ ఏఈ శివారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ కరణం భవాని, జిల్లాలోని అన్ని మండలాల హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

హౌసింగ్ డీఈఈ మధుసూధన్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

ఎస్సీ కుల గణనపై అభ్యంతరాల చివరి గడువు పొడిగింపు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త

ఎస్సీ కుల గణనపై నిర్వహిస్తున్న అభ్యంతరాలు (ఆడిట్ ప్రక్రియ) స్వీకరణ గడువును జనవరి 07వ తేది వరకు పొడిగిస్తున్నట్లు జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ శివనారాయణ శర్మ తెలిపారు. డిసెంబర్ 31వ తేదితో గడువు ముగియనుండటంతో మరొక వారం రోజులు పొడిగిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసిందని మంగళవారం ఒకప్రకటనలో పేర్కొన్నారు. ఎస్ఓపి విధి విధానాలు తెలుపుతూ ప్రభుత్వం 265 నెంబరు జీవో విడుదలచేసినట్లు తెలిపారు. ఈ మేరకు జనవరి 7వ తేది వరకు కుల గణనపై నిర్దేశిత ప్రాంతాల్లో సంబంధిత అధికారులు ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరిస్తారన్నారు. స్వీకరించిన వివరాలను ఆన్‌లైన్‌ప్రక్రియ ద్వారా జనవరి 11వ తేది వరకు అధికారులు నమోదు చేస్తారని, అనంతరం అన్ని తనిఖీలు పూర్తి చేసి తుది కులగణన సర్వే వివరాలను జనవరి 17వ తేది గ్రామ/వార్డు సచివాలయాల వద్ద విడుదల చేస్తారని వెల్లడించారు. మండల ప్రత్యేక అధికారులు సంబంధిత ప్రక్రియ పూర్తి స్థాయిలో పర్యవేక్షించాలని ప్రకటన ద్వారా ఆదేశించారు.

బిజెపి నూతన మండల అధ్యక్షుడిగా మ్యాస్ నాగరాజు ఎన్నిక

కూడేరు, డిసెంబర్ 31 ప్రభాతవార్త

కూడేరుమండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కూడేరు బిజెపి మండల అధ్యక్షుడిగా మ్యాస్ నాగరాజును, ఎన్నుకొని నియమించడం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథి గా బిజెపి ఉరవకొండ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్ చార్జ్ కొనకొండ్ల రాజేష్ హాజరయ్యారు. సమావేశంలో వారు మాట్లాడుతూ.. నూతన కమిటీ ఆధ్వర్యంలో ప్రజల కోసం అహర్నిశలు కష్టపడి పార్టీ బలో పేతం చేయాలని సూచిస్తూ అధ్యక్షునిగా ఎన్నికైన నాగరాజుకు అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో మండల మాజీ అధ్యక్షులు ఆంజినేయులు, సీనియర్ నాయకులు మలోబులు, జిల్లా యువమోర్చ అధ్యక్షుడు కురు గుంట మనోహర్, జిల్లా కిసాన్‌మోర్చా, సభ్యులు రామాంజినేయులు, మహిళా బిజెపి కార్యకర్త అనసూయమ్మ, బొంబాయి ఓబులేసు, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడు వెంకటేష్‌నాయక్, ఎస్సీ మోర్చా నాయకులు శ్రీనివాస్, బోయ కిషోర్, సుధాకర్‌బాబు, జెన్నేరాజ్‌కుమార్, జెన్నే రామాంజి పాల్గొన్నారు.

బిజెపి నూతన మండల అధ్యక్షులు మ్యాస్ నాగరాజు

కూడేరు వైసీపీ జడ్పిటిసి టిడిపిలో చేరిక
- కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

కూడేరు, డిసెంబర్ 31 ప్రభాతవార్త

వైఎస్ఆర్‌సిపి పార్టీకి సంబంధించిన ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండల జడ్పిటిసి తుప్పటి అశ్విని ఆమె భర్త తుప్పటి హరీష్‌లు మంగళవారం వైఎస్ఆర్‌సిపికి రాజీనామా చేసి, తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరిని సాధారణంగా తెలుగు దేశం పార్టీలోకి ఆహ్వానిస్తూ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పార్టీ కండువాలు వేసి టిడిపిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్డీయే కూటమి ప్రభుత్వం పాలనకు ఆకర్షితులై వైసీపీని వీడి టిడిపిలో చేరామని భాంత ప్రధాని నరేంద్రఎంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు వీరిని ఆదర్శంగా తీసుకుని ఎన్డీయే కూటమి ప్రభుత్వ పరిపాలన, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలోకి చేరడం జరిగిందని వారు తెలియజేశారు.

కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్

పింఛన్ల పంపిణీలో అనంతకు రెండో స్థానం

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త

ప్రభుత్వ ఆదేశాల మేరకు జనవరి ఒకటో తేదీకి సంబంధించిన పింఛన్లు ఒకరోజు ముందుగానే డిసెంబర్ 31వ తేది జిల్లా కలెక్టర్, ట్రైనీ కలెక్టర్ వారి ఆధ్వర్యంలో చేపట్టిన పింఛన్ల పంపిణీ కార్యక్రమం రాష్ట్రంలో అనంతపురం జిల్లాకు రెండో స్థానం వచ్చిందని డిఆర్‌డిఏ పిడి ఈశ్వరయ్య తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 2,81,027 పింఛన్ల 96.72 శాతం పింఛన్లకు రూ.119.74 కోట్లు నగదు పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన, పెన్షన్ కమాండ్ కంట్రోల్ రూం డిఆర్‌డిఏ వెలుగు సిబ్బందికి, మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, డిఆర్

ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో సంపద సృష్టికర్త సీఎం చంద్రబాబు

మడకశిర టౌన్ డిసెంబర్ 31 ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో సంపదను సృష్టించే దమ్మున్న నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు . మంగళవారం మండల పరిధిలోని దిగువ రామగిరి , పట్టణంలోని దళితవాడలో టిటిడి బోర్డు మెంబర్, ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మె ల్సీ గుండుమల తిప్పే స్వామి, చేతుల మీదుగా వృద్ధులు, వితంతువులుఖి ఒంటరి మహిళలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు మాట్లాడుతూ: భారతదేశంలో నే ఎక్కడా లేని విధంగా కూటమి ప్రభుత్వం ఒకరోజు ముందే వృద్ధులకు4,000 , వికలాంగులకు 6,000 పింఛన్ పంపిణీ చేయడంలో విజయం సాధించ మన్నారు. రెండు కిలోమీటర్ల పక్కన ఉన్నటువంటి కర్ణాటక రాష్ట్రంలో లబ్ధిదారులకు 1,200 రూపాయలు ఇవ్వడానికి చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. పెన్షన్ దారులకు రెండు నెలలకు ఒకసారి మూడు నెలలకు ఒకసారి ఖాతాలో జమ చేస్తున్నారని. మన ఆంధ్ర ప్రదేశ్లో అలా కాకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లబ్ధిదారులకు పెన్షన్లు అందజేసి వారి ఇళ్లలో పండగ వాతావరణం తీసుకొచ్చార న్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన జగన్మోహన్ రెడ్డిని దీటుగా ఎదుర్కొని. కూట మిప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు ఒకటో తారీకు పెన్షన్ ఆగకుండా పంపి ణీ చేసిన ఘనత చంద్రబాబు నాయుడుకి దక్కుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నో విజ యాలు సాధించే దిశగా అడుగులు వేస్తూ ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్ లక్ష్మీ నారాయణ. సత్యసాయి జిల్లా మైనార్టీ అధ్యక్షుడు భక్తర్, కౌన్సిలర్లు నరసిం హారాజు, ఉమా శంకర్,శ్రీ నివాసులు, హనుమంతు, తెలుగు యువత నాయకుడు తిమ్మరాజు, మంజునాథ్, రామకృష్ణ, వెంకటాద్రి, కిష్టప్ప, మార్కెట్ బాబు, శంకర్, మారుతి, ఈశ్వర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

శ్రీవారి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

కదిరి, డిసెంబర్ 31 ప్రభాతవార్త

ప్రముఖ ప్రసిద్ధి గాంచిన శ్రీమత్ఖాద్రి లక్ష్మినరసింహస్వామి 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్స్థానిక నరసింహస్వామి ఆలయంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భ ంగా కందికుంట వెంకట ప్రసాద్ ముందుగా నియోజకవర్గ ప్రజలకు ఆంగ్ల నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలను తెలియజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. లక్ష్మినరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో జరిగే వైకుంఠ ఏకాదశి మన రాష్ట్రం నుంచే కాక పక్క రాష్ట్రం నుంచి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొంటారని, వైకుంఠ ఏకాదశి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బ ందులు తలెత్తకుండా అన్ని సైకర్యాలు కల్పిస్తామన్నారు. గతంలో కంటే అత్య ంత వైభవంగా నరసింహ స్వా మి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తామని అందుకు అవసరమైన ఏర్పాట్లను కూడా ముం దస్తుగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ శ్రీనివా స్‌రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు నరసింహాచార్యులు, పార్థసారధి, టిడిపి నాయకులు మనోహర్ నాయుడు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

పేదలు పస్తులుండరాదనే సీఎం తపన - కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం, డిసెంబర్ 31 ప్రభాతవార్త:

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వం లోని కూటమి ప్రభుత్వ పని చేస్తోందని ప్రభుత్వ విప్, రాయదుర్గం శాసన సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గం నియోజకవర్గ పరిధిలోని బొమ్మనహాల్ మండలం నేమకల్లు గ్రామంలో మంగళవారం జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రతి సామాన్యుడికి ప్రగతి ఫలాలు అందించాలని సీఎం నిత్యం తపన పడుతుంటారన్నారు. నరపతి పేదవాడు ఆనందంగా ఉండాలి, ఆకలితో ఉండకూడదనే ఆయన ఆలోచన ప్రశంసనీయం. అదే గ్రామంలో గత నెల ముఖ్యమంత్రి అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరించిన వారిలో 43 మందికి ఈ నెల కొత్తగా పింఛనున్న అందజేయడం జరగబోతోందన్నారు. ప్రజల కోసం ఇంతగా పరితపించే వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉండటం మన రాష్ట్ర ప్రజానీయం చేసుకున్న గొప్ప అదృష్టమని పేర్కొన్నారు. ఏ రాష్ట్రంలో జరగని విధంగా, ఎవ్వరూ చేయని విధంగా మన రాష్ట్రంలో చంద్రబాబు చేస్తున్నారు. పింఛన్లు పొందుతున్న వారు ఎవరి మీద ఆధారపడకుండా తమ కాళ్ళమీద నిలబడ్డామనే విశ్వాసం, భరోసాతో బతుకుతున్నారన్నారు. ప్రతి నెలా ఒకటో తేదీ కంటే ముందే నేరుగా ప్రజల ఇంటి ముంగిటికే వెళ్ళి పింఛన్లు అందించటం గొప్ప అదృష్టంగా భావిస్తున్నట్లు తెలియజేశారు.

ఆదర్శ గ్రామంగా నేమకల్లు – ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ గ్రామానికి రావడంతో గ్రామ భవిష్యత్ మారబోతోందన్నారు. ఆదర్శ వంతమైన గ్రామంగా తీర్చిదిద్దటానికి గ్రామంలో బీసీ బాలుర ఆశ్రమ పాఠశాల, ఆలయ ఆధునీకరణ చేస్తామన్నారు. సిమెంట్ రోడ్లు, మురికి కాల్వలు, అర్హులైన వారందరికీ పక్కా ఇండ్లు, ఇంటిపై సోలార్ విద్యుత్ ఉత్పత్తి ఫలకాల ఏర్పాటు చేస్తామన్నారు. ఇత రాత్ర మౌళిక సదుపాయాల తో జిల్లాలోనే ఓ ఆదర్శవ ంతమైన గ్రామంగా తీర్చి దిద్దుతామని హామీ ఇచ్చారు.

పేదలు పస్తులుండరాదనే సీఎం తపన..కాలవ శ్రీనివాసులు

ప్రతి రైతు ఆనందంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పం

బుక్కుపట్నం చెరువుకు నీరు విడుదల చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి టౌన్ డిసెంబర్ 31 ప్రభాతవార్త

పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని పెద్ద కమ్మవారిపల్లి సమీపంలో హంద్రీ నీవా కాలువ ద్వారా పారుతున్న కృష్ణాజిల్లాలను బుక్కపట్నం చెరువుకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా నీటిని విడుదల చేశారు. పెద్ద కమ్మవారి పల్లి సమీపంలో హంద్రీ నీవా కాలవ ద్వారా పారుతున్న కృష్ణా జలాలను మంగళవారం జేసీబి తో కాలువకు గండి కొట్టి చెరువుకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ,రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ నూతన సంవత్సరంలో రైతుల జీవితాల్లో వెలుగులు నింపాలని భగవంతున్ని కోరుకుంటున్నట్లు తెలిపారు. రైతు బాగుంటే రాజ్యం బాగుంటుందనే నానుడిని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు నిజం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి కన్వీనర్లు రామాంజనేయులు,విజయ్ కుమార్, శుభచంద్ర,రామ్,సూరి,సురేష్ ,గంగాధర నాయుడు, సుబ్రహ్మణ్యం, వెంకటేష్, కిష్టప్ప, తదితరులు పాల్గొన్నారు.

నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే,మాజీ మంత్రి

ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, డిసెంబర్ 31 ప్రభాతవార్త

రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ రాష్ట్ర ప్రజలకు నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. 2024వ సంవత్సరంలో ఎదురైన చేదు జ్ఞాపకాలను చెరిపివేసి 2025 నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, ప్రతి ఒక్కరి ఆశలు, ఆశయాలు, ఆకాంక్షలు నెరవేరాలని ఆకాంక్షించారు. ఉప్పొంగిన ఉత్సాహంతో ప్రతి ఒక్కరూ కొత్త ఏడాదికి స్వాగతం పలకాలన్నారు. కొత్త సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, ఆ వెలుగులు ఏడాదంతా ఉండాలని కోరుకున్నారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని తమ కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. నూతన సంవత్సరంలోనూ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ప్రజలందరికి ఆరోగ్యం, ఐశ్వర్యం, సకల సంప దలు, సుఖ సంతోషాలు చేకూరాలన్నా రు. రాష్ట్ర ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా నూతన సంవత్సరం రోజు శుభాకాంక్షలు తెలపడానికి వచ్చే నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అధికారులకు పండ్లు, పూలహారాలు, బొకేలు, శాలువాలు తీసుకొని రాకూడదని మంత్రి క్యాంపు కార్యాలయ వర్గాలు సూచించాయ వాటికి బదులుగా నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్ లను తీసుకురావడం వలన అవి పేద విద్యార్థులకు ఉపయోగపడతాయని తెలిపారు.

మంత్రి పయ్యావుల కేశవ్

సంక్రాంతి పండుగకు ప్రయాణీకుల సౌకర్యార్థం 266 బస్సులు ఏర్పాటు

- ఆర్టీసి రీజినల్ మేనేజర్ సుమంత్ ఆర్.ఆదోని

అనంతపురం కలెక్టరేట్, డిసెంబర్ 31 ప్రభాతవార్త

సంక్రాంతి పండుగ సందర్భంగా హైదరాబాద్, విజయవాడ, బెంగళూరు. తిరుపతి, ఒంగోలు, నెల్లూరు. చెన్నై ప్రాంతాల నుండి ప్రయాణీకుల సౌకర్యార్థం జిల్లాలోని అన్ని డిపోల నుండి అదనపు బస్సులు తిప్పాలని నిర్ణయించినట్లు రీజినల్ మేనేజర్ సుమంత్ ఆర్.ఆదోని ఒక ప్రకటనలో తెలిపారు.

హైదరాబాద్, విజయవాడ, బెంగళూరు. తిరుపతి, ఒంగోలు, నెల్లూరు, చెన్నై నుండి జిల్లాకు రావడానికి జనవరి 9 నుండి 12వతేదీ వరకు మొత్తం 136 అదనపు బస్సులు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. అలాగే సంక్రాంతి అనంతరం ఈ నెల 14 నుండి 19వతేదీ వరకు తిరుగు ప్రయాణానికి కూడా 130 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామని మొత్తంగా సంక్రాంతికి 266 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు రీజినల్ మేనేజర్ సుమంత్ ఆర్.ఆదోని తెలిపారు. ప్రయాణీకుల సౌకర్యార్థం ఈ అదనపు బస్సుల్లో ఎలాంటి అదనపు చార్జీలు వసూలు చేయడంలేదని సాధారణ చార్జీలతోనే ప్రయాణం చేయవచ్చని తెలిపారు. ఈ ప్రత్యేక బస్సులకు అన్నింటికి రిజర్వేషన్ సౌకర్యం కల్పించామన్నారు. ఏపిఎస్ఆర్టీసి వెబ్‌సైట్‌లో టికెట్లు బుక్ చేసుకోవచ్చని రానుపోను టికెట్లు ఒకేసారి బుక్ చేసుకున్న వారికి 10 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు తెలిపారు. కావునా ప్రయాణీకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్టీసి బస్సుల్లో ప్రయాణించి సురక్షిత ప్రయాణం చేయాలని ఆర్ఎం సుమంత్ ఆర్.ఆదోని తెలిపారు.

సుమంత్ ఆర్.ఆదోని

ఆసుపత్రిలో ఫించన్ అందజేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి పల్లె

నల్లమాడ డిసెంబర్ 31 ప్రభాతవార్త,

కాలు ఆపరేషన్‌తో నల్లమాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న గోపన్నకు జనవరి నెల సామాజిక ఫింఛన్‌ను మంగళవారం ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిలు ఆసుపత్రికి వెళ్లి లబ్దిదారునికి అందజేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం నల్లమాడలో ఎమ్మెల్యేతో పాటు మాజీ పల్లె రఘునాథరెడ్డి పాల్గొని అబ్దిదారులకు ఫింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అహర్నిషలు కృషి చేస్తుందని వారు తెలిపారు. కష్టాల్లో ఉన్న పేదలను దృష్టిలో ఉంచుకొని వారి ఇంటి వద్దకే ఒక రోజు ముందుగానే ఉద్యోగలు వెళ్లి ఫిచన్ అందించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారని తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి చంద్రబాబునాయుడు ఇంటి పెద్ద కొడుకుగా అండగా ఉంటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నల్లమాడలో ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మైలే శివశంకర, మాజీ ఎంపీపీ బ్రహ్మానందరెడ్డి, సర్పంచు భారతీ, సలాంఖాన్, పంచాయితీ కార్యదర్శి విశ్వనాథరెడ్డి, గెన్‌రెడ్డి, బుట్టినాగభూషణం నాయుడు, పాపారాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఫించన్లను పంపిణీ చేస్తున్న ఎమెల్యే సింధూర, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

సంక్షేమం, అభివృద్ధి రెండింటిని సమంగా ముందుకు తీసుకెళ్తాం

- తాను ఎక్కడికి వెళ్ళినా నాఆలోచన నియోజకవర్గ అభివృద్ధిపైనే ఉంటుంది - రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ - రూపానాయక్ తాండాలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లను పంపిణీ చేసిన మంత్రి

ఉరవకొండ, డిసెంబర్ 31 ప్రభాతవార్త

రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రెండింటిని సమంగా ముందుకు తీసుకె ళ్లడమే తమ కూటమి ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. మంగళవారం ఉరవకొండ నియోజకవర్గం పరిధిలోని వజ్రకరూరు మండలం రూపానాయక్ తాండా (వెంకటాంపల్లి పెద్ద తాండా) గ్రామంలో ఒకరోజు ముందుగానే లబ్ధిదారుల ఇంటి వద్దకే స్వయ ంగా వెళ్లి ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్‌ల సొమ్మును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముందుగా గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని మంత్రి తనిఖీ చేశారు. పాలు తాగారా, భోజనం చేశారా అంటూ చిన్నారులతో మంత్రి ఆప్యాయంగా మాట్లాడారు. అనంతరం గ్రామంలో పెన్షన్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామమంతా పర్యటిస్తూ గ్రామంలో రోడ్డుపై నీటి ప్రవాహం ఉండడంతో ఎందుకిలా రోడ్డుపై నీరు ప్రవహిస్తోందని ప్రజలను అడిగి తెలుసుకుని, వెంటనే డ్రైనేజీ నిర్మాణా నికోసం ఎన్ఆర్ఈజిఎస్ కింద ప్రతిపాదనలు పంపించాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణం పూర్తికాగా, క్యూరింగ్ పూర్తి అయినా రోడ్డుపై మట్టి ఎత్తిన తర్వాతే బిల్లులు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. తదనంతరం గ్రామంలోని బంజారాల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ దేవాలయంలో పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ తమ కూటమి ప్రభు త్వం ప్రజల ఆశలు, ఆకాంక్షలు, నమ్మకంతో ఏర్పడిందన్నారు. గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి మంచి విజయాన్ని ప్రజలు అందించారని, ఇలాంటి విజయం అందించేందుకు 30 ఏళ్లు పట్టిందన్నారు. రాష్ట్రానికి మంత్రి అయినా ఉరవకొండ నియోజకవర్గం అభివృద్ధికి తాను కూలీగానే పనిచేస్తానని మరోసారి స్పష్టం చేశారు. అధికారం ప్రజలకు ఉపయోగపడే ఆయుధం కావాలన్నారు. గత ప్రభుత్వం అప్పుల కుంపటి ఇచ్చిపోయారని, దానిని సరి చేసేందుకు ఉదయం, రాత్రి కూడా పనిచేయాల్సి వస్తోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా చాలా కష్టపడి పని చేస్తున్నారన్నారు. రైతులు, యువకులు, మహిళలు, ప్రజలు తమ ప్రభుత్వంపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, వారి ఆశలు నెరవేర్చేలా పనిచేస్తున్నా మన్నారు. రాయలసీమకు నీళ్లు వస్తే తప్ప భవిష్యత్తులో అభివృద్ధి జరగదని భావించి నీటిని తీసుకువచ్చేందుకు కృషి చేస్తామన్నారు. తమ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని సమానంగా ముందుకు తీసుకెళ్తుందని, రోడ్లు బాగు ంటే అభివృద్ధి బాగుంటుందని, ప్రతి రోడ్డుని అభివృద్ధి చేస్తామన్నారు. ఈ ప్రాంతంలో నెలకొన్న తాగునీటి సమస్యను తీర్చేందుకు హంద్రీనీ వా కాలువపై స్పష్టమైన ప్రకటన చేయబోతు న్నామన్నారు. 30 ఏళ్లుగా రాజకీయ ంగా ఉరవకొండ నియోజకవర్గం నన్ను ఆదుకుందని, దానిని తాను మరువనని, తాను ఎక్కడికి వెళ్ళినా నా ఆలోచన నియోజ కవర్గ అభివృద్ధిపైనే ఉంటుందన్నారు. ప్రతి పల్లెను, గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని, తాగు, సాగునీరు, విద్యుత్ సౌక ర్యం కల్పించడంతో పాటు చదువుకున్న వారికి ఉద్యోగ అవకాశాలు కల్పి స్తామన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఉరవకొండ నియోజకవర్గంలో కొద్ది రోజుల కింద జాబ్ మేళా పెట్టామన్నారు. రూపా నాయక్ తాండా గ్రామంలో పెన్షన్లు, ఇళ్ల స్థలాలు, ఇళ్ల కోసం చాలామంది అర్జీలు పెట్టుకున్నారని, అందరికీ ఉపయోగపడేలా, సౌకర్యవతంగా ఉండేలా స్థలాలు అందిస్తామని, ఇక్కడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం కూడా సాయం చేస్తుందని, ఇందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో గుంతకల్లు ఆర్డీఓ ఎబివిఎస్బి శ్రీనివాస్, మండల ప్రత్యేక అధికారి, ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ అదిశేష నాయుడు, తహసిల్దార్ నసీర్ అహ్మద్, ఎంపిపి రమాదేవి, సర్పంచ్ కొర్ర శివాజీ, వెంకటాంపల్లి సర్పంచ్ కమలమ్మ, ఎంపీడీవో రవి ప్రసాద్, టిడిపి మండల కన్వీనర్ నూతేటి వెం కటేశ్వర్లు, సీనియర్ నాయకులు ఎస్.కె. కేశవ నా యక్, నాయకులు తుల సీదాస్ నాయక్, సుబ్రహ్మణ్యం నాయక్, మహేష్ నాయక్, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గౌతం కుమార్, మాజీ ఎంపీపీ నాగేశ్వరరావు, బిజెపి గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు రంజిత్ నాయక్, సచివాలయ ఉద్యోగులు ఉమామహేశ్వర్ రెడ్డి, లీలేష్ రావు, దామ నాయక్, గన్నేనాయక్, బాలునా యక్, హనుమేష్, సర్వేయర్ వంశీ, పంచాయతీ సెక్రెటరీ మురళీమోహన్, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పయ్యావుల కేశవ్‌కు ఘన స్వాగతం పలుకుతున్న స్థానికులు

నగారా మ్రోగిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్

అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులతో మాట్లాడుతున్న మంత్రి పయ్యావుల కేశవ్

పింఛన్ల పెంపు చేసిన ఘనత చంద్రబాబు దే ఎమ్మెల్యే

బుక్కరాయసముద్రం డిశంబర్ 31 ప్రభాతవార్త

పింఛన్ డబ్బులు పెంపు ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు దే అని ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ అన్నారు.మంగళవారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని రెడ్డిపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల డబ్బులు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ తోపాటు ఎంపి అంబికా లక్ష్మినారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగ వారు మాట్లడుతూ దీర్ఘకాలిక వ్యాధులతో కదలలేక మంచాన ఉన్న లబ్దిదారులకు రూ 15000లు చేసి పేదల ఆర్థిక భరోసాను కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వనిదే వృద్ధాప్య పింఛన్ పొందుతున్న వ్యక్తి మరణిస్తే మరుసటి నెల లో స్పౌజు పింఛన్ కింద వితంతు పింఛన్ ను మహిళకు కూటమి ప్రభు త్వం అందజే స్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనరు అశో కుమార్, పసుపుల శ్రీరా మిరెడ్డి ,ఎంపీపీ సునిత, రామక్రిష్ణ, ఆది నారాయణ, ఓబులపతి, తోపాటు అదికారులు టిడిపి, జనసేన నాయకులు తదితిరులు పాల్గొన్నారు.

పింఛన్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, శ్రావణీశ్రీ,ఎంపి అంబికా లక్ష్మినారాయణ

కంది పంటను పరిశీలించిన రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

- దిగుబడిపై రైతులతో ఆరా తీసిన మంత్రి

ఉరవకొండ, డిసెంబర్ 31 ప్రభాతవార్త

నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూరు మండలం రూపానాయక్ తాండా (వెంకటాంపల్లి పెద్ద తాండా) వద్ద మంగళవారం కంది పంటను రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పరిశీలించారు. రూపానాయక్ తాండా నుంచి ఉరవకొండ వెళుతూ దారిలో కంది పంటను పరిశీలించి, రైతులతో మంత్రి కాసేపు ముచ్చటించారు. ఈసారి కంది పంటలో దిగుబడి ఎంత వచ్చింది, ఎంత ఆదాయం వచ్చింది, పంటల పరిస్థితి ఎలా ఉంది, తదితర వివరాలను మంత్రి ఆరా తీశారు. గతంలో ఇలా ఎవరు పంటలను పరిశీలించి తమ బాగోగులు అడిగి తెలుసుకోలేదని రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కంది పంటను పరిశీలిస్తున్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

రైతులతో మాట్లాడుతున్న మంత్రి

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పూలదండలు పూల బొకేలు తీసుకురావద్దు

పేద విద్యార్థుల సంక్షేమం కోసం పుస్తకాలు నోట్ బుక్కులు బహుమతిగా ఇద్దాం - అందరికీ 2025నూతన సంవత్సర శుభాకాంక్షలు - ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె

పుట్టపర్తి టౌన్ డిసెంబర్ 31 ప్రభాతవార్త

2025 జనవరి 1 న నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పూల బొకేలు,పూలదండలు వంటివి ఎవరు తీసుకొని రావద్దని పచ్చని మొక్కలు ,నోట్ పుస్తకాల బహుమతితో మాత్రమే రావాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి నియోజ కవర్గ ప్రజలకు సూచించారు. 2025 జనవరి 1 నుంచి కొత్త జీవితం, ఆనందం, సంతోషం తో సాగిద్దామన్నారు. ఈ నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పర్యావరణ పరిరక్షణ కోసం పచ్చని మొక్కలతో స్వాగతం పలికేందుకు నూతన ఒరవడికి శ్రీకారం చూడదామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజవర్గ ప్రజలు ఇకపై ఎవరు పూల దండలు, పూల బొకేలు వంటివి తీసుకొని రావద్దని సూచించారు. అనవసరంగా డబ్బులు వృథా చేయవద్దని విన్నవించారు. పేద విద్యార్థుల సంక్షేమం కోసం కథల పుస్తకాలు, మానవతా విలువలతో కూడిన పుస్తకాలు, రామాయ ణం, భాగవతం, భగవద్గీత ,నోట్ పుస్తకాలు వంటివి బహుమతి గా తీసుకొని రావాలని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు కోరారు.2025 జనవరి 1న నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఉదయం 6 గంటల నుంచి 8.30 గంటల వరకు అనంతపురం నగరంలోని బస్టాండ్ సమీపంలోని వేణు గోపాల్ నగర్‌లో ఉన్న పల్లె నివాసంలో అందు బాటులో ఉంటారు.ఉదయం 9 నుంచి 10 గంటల వరకు అనంతపురం పీవీ కేకే ఇంజ నీరింగ్ కళాశాలలో విద్యార్థులతో కలసి నూతన వేడుకలు జరుపుకుంటారు. అనంతరం 11 గంటలకు పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పుట్టపర్తి నియోజవర్గ ప్రజలకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి అందుబాటులో ఉంటారని తెలిపారు.ఈ నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పల్లె అభిమానులు ,ప్రభు త్వ అధికారులు, ఉద్యోగులు ,పుట్టప ర్తి నియోజకవర్గ ప్రజలు ,స్థానిక టిడిపి ,బిజెపి ,జనసేన కుటుంబ సభ్యులు ఈ సమాచారాన్ని గమనించగలరని కోరారు.

ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

బ